నవతెలంగాణ బుధవారం 12 మార్చి 2025

# డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలపై పున:సమీక్ష చేయండి

## ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు టీపీడీఎంఏ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించిన వ్యవస్థను పున:సమీక్ష చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డిని తెలంగాణ ప్రయివేటు డిగ్రీ కాలేజీ యాజమాన్యాల సంఘం (టీపీడీఎంఏ) కోరింది. మంగళవారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో టీపీడీఎంతో ప్రతినిధులతో తొలిసారిగా బాలకిష్టారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. సిలబస్‌ను నవీకరించాలనీ, మార్పులు చేయాలని వారు కోరారు. ఆన్‌లైన్ ప్రవేశాల వ్యవస్థను పున:సమీక్ష చేయాలని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సెమిస్టర్ విధానాన్ని, డిటెన్షన్ విధానాన్ని పరిశీలించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నైపుణ్యంతో కూడిన విద్యార్థుల అవసరం ఎంతో ఉందన్నారు. ప్రపంచ అవసరాలను తీర్చగలిగే మానవ వనరులను మరింత శిక్షణతో సిద్ధం చేసేందుకు విస్తృత అవకాశాలను కలిగి ఉన్నామని వివరించారు. డిజిటలైజేషన్ విద్యాబోధన, అభ్యాస పద్ధతులను విప్లవాత్మకంగా మారుస్తామన్నారు. అకడమిక్ విధానాన్ని పునర్నిర్వచించడంతోపాటు నాణ్యత, సమానత్వం, ఉత్తమమైన పద్ధతులను చేపడతామని చెప్పారు. ప్రాక్టికల్ ఓరియెంటెడ్‌గా సిలబస్ ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. డిజిటల్ రూపంలో కూడా అధ్యయన సామగ్రిని పొందగలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్‌ను రూపకల్పన చేసి విద్యార్థులు ఉద్యోగ సంసిద్ధత సాధించేలా చేస్తామని వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, సెమిస్టర్ విధానం, డిటెన్షన్ విధానానికి సంబంధించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లను అవగాహన చేసుకున్నామని అన్నారు. వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఒక్కసారిగా మార్పులు తేవడం సాధ్యం కాదన్నారు. ఎవరికీ నష్టం కలగకుండా విద్యాప్రమాణాలను మెరుగుపర్చేలా పరిష్కారాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీడీఎంఏ అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ పరమేశ్వర్, నాయకులు నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త, హైదరాబాద్, బుధవారం 12, మార్చి 2025

# సమ్మక్క వర్సిటీ విసిగా వైఎల్ శ్రీనివాస్

తెలంగాణలోని ములుగు జిల్లాలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి.. దానికి సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీగా నామకరణం చేసింది. 2024 మార్చిలోనే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తాత్కాలిక భవనాలలో యూనివర్సిటీని ప్రారంభించారు. రూ.889 కోట్లతో యూనివర్సిటీ నిర్మాణం తలపెట్టి.. కొత్త భవనాల నిర్మాణాన్ని ప్రారంభించారు. ట్రైబల్ యూనివర్సిటీ విసిగా నియమితులైన ప్రొఫెసర్ వైఎల్ శ్రీనివాస్ 1992లో ఉస్మానియా యూనివర్సిటీలో చేరారు. 2017 వరకు హైదరాబాద్ కోఠిలోని యూనివర్సిటీ కాలేజ్ ఫర్ ఉమెన్‌లోపని చేశారు. అనంతరం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్(ఓయూ)కి బదిలీ అయ్యారు. 2019 నంచి 2021 వరకు ఉస్మానియాయూనివర్సిటీలో ఇంగ్లీష్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చెర్మన్‌గా.. ఆ తరాత ఇంగ్లీష్ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. 2021 డిసెంబర్‌లో ఇంగ్లీష్ అండ్ ఫార్సన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో చేరారు. స్కూల్ ఆఫ్ లిటరరీ స్టడీస్(ఇంగ్లీష్ లిటరేచర్) విభాగంలో ప్రొఫెసర్‌గా బాధ్యతను నిర్వర్తించారు. గతంలో కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం తోపాటు మహబూబ్‌నగర్ పాలమూరు విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చెర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. ప్రొఫెసర్ వైఎల్ శ్రీనివాస్ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యా లయం ఇంగ్లీష్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా కొనసాగుతున్నారు.

# సిలబస్ మార్పు, ఆన్‌లైన్ అడ్మిషన్లపై ఉన్నత విద్యామండలి సమావేశం

## ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాలతో సమావేశం

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలతో తెలంగాణ ఉన్నత విద్యా మండలి మంగళవారం సమావేశం నిర్వహించింది. డిగ్రీ కోర్సుల ప్రవేశాల వ్యవస్థ(దోస్త్) సిలబస్ పునర్వ్యవస్థీకరణపై మెదటిసారి సమావేశానికి హాజరైన యాజామాన్యాలకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. పరమేశ్వర్, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, నరసింహ యాదవ్ పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా సిలబస్ నవీకరణ, మార్పులతోపాటు ఆన్‌లైన్ అడ్మిషన్ వ్యవస్థపై పునఃసమీక్ష, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలు, సెమిస్టర్ సిస్టమ్, డిటెన్షన్ విధానంపై చర్చించారు. సిలబస్ పునఃసమీక్షపై ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ మరింత ప్రాక్టికల్‌ఓరియెంటెడ్‌గా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు డిజిటల్ రూపంలో కూడా అధ్యయన సామగ్రిని పొందగలుగేలా చర్యలు తీసుకుంటామన్నారు. సిలబస్‌ను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపకల్పన చేసి, విద్యార్థులు ఉద్యోగ సిద్ధత సాధించేందుకు ఉపకరించేదిగా రూపొందించనున్నట్లు తెలిపారు.

# నేడు పిఇ సెట్ నోటిఫికేషన్

## 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ, మే 24 తుది గడువు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్(పీఈసెట్)-2025కి సంబంధించిన నోటిఫికేషన్ నేడు (బుధవారం మార్చి 12)న జారీ చేయనున్నారు. దరఖాస్తులను ఈ నెల 15 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. పీఈసెట్-2025ను పాలమూరు యూనివర్సిటీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. నేడు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నట్టు పీఈసెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్‌ఎస్ దిలీప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఈసెట్ దరఖాస్తులను ఈ నెల 15 నుంచి మే 24 వరకు స్వీకరించనున్నారు.

### నేడు పిజి ఇసెట్-2025 నోటిఫికేషన్ జారీ

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో.. ఇంజనీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పిజి ఈసెట్-2025కి సంబంధించిన నోటిఫికేషన్ నేడు(బుధవారం మార్చి 12) జారీ చేయనున్నారు. దరఖాస్తులను ఈ నెల 17 నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను నేడు జారీ చేయనున్నట్టు పిజి ఈ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ అరుణ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# TGCHE HOLDS MEETING WITH PVT COLLEGE MANAGEMENTS

## Revamping of syllabus and other issues discussed

HANS NEWS SERVICE
HYDERABAD




TELANGANA Council of Higher Education (TGHE) Chairman, Prof Balakista Reddy recalled the significance of the Global Meet for Human Resources, emphasising the growing need for skilled professionals.

Speaking at a meeting convened with the private undergraduate colleges association members on Tuesday, he pointed out that the world is increasingly looking towards India, home to the second-largest youth population. He also noted that many Indians hold prominent positions globally and are instrumental in the digital revolution. He highlighted the need to train and prepare the workforce to meet global demands. The Chairman discussed how digitalisation has transformed teaching and learning methodologies, allowing for multidisciplinary curricula and making education more accessible and technology-driven. He remarked that the unprecedented impact of the COVID-19 pandemic had accelerated the adoption of hybrid learning models, prompting institutions to reconsider traditional education systems and embrace digital innovations. These changes, he indicated, would redefine academics, ensuring quality, inclusivity, and excellence in higher education. He announced that the revision of the syllabus would focus on making it more practical-oriented, with students providing materials in digital formats. The updated curriculum will be tailored to the specific needs of various industries and academic disciplines, ensuring graduates are job-ready. Regarding fee reimbursement, the semester system, and the detention system, the Chairman stated, "We understand the challenges faced by students and are committed to addressing them systematically." He acknowledged that while it is difficult to implement all changes immediately, progress would be made gradually to improve the situation. The Chairman reaffirmed his commitment to continuous improvement, promising a dynamic an responsive higher educa tion system that empower students and contributes t the state's progress. The re view process is expected t include consultations wit industry experts, academic professionals, and student representatives to ensure holistic and effective outcomes.

Earlier, he thanked the Private Degree Colleges Association for participating in a brainstorming session, aimed at revamping the admissions process and syllabus for undergraduate courses. The Correspondents and Secretaries of various degree colleges raised the following issues during the meeting. They included – updating and modifying the syllabus; reviewing online admissions; fee reimbursement and semester and detention systems.

బుధవారం • 12 మార్చి 2025
ఆంధ్రజ్యోతి

# నేడు పీజీఈసెట్-2025 నోటిఫికేషన్

హైదరాబాద్ సిటీ, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పోస్టు గ్రాడ్యుయేషన్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీజీఈసెట్)2025 నోటిఫికేషన్‌ను బుధవారం ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు కన్వీనర్ డాక్టర్ ఎ. అరుణకుమారి తెలిపారు. ఈ నెల 17 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అర్హతలు, కోర్సులు, ఫీజులు.. తదితర వివరాల కోసం అభ్యర్థులు పీజీఈసెట్.టీజీసీహెచ్ఈ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌ను చూడాల్సిందిగా సూచించారు.

మన తెలంగాణ
బుధవారం 12, మార్చి 2025

# 17 నుంచి పిజిఇసెట్ దరఖాస్తులు

## • నేడు నోటిఫికేషన్ విడుదల

**మన తెలంగాణ**/హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ పిజి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజి పిజిఇసెట్ నోటిఫికేషన్ బుధవారం విడుదల కానున్నది. ఈ నెల 17 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. జూన్ 16నుంచి 19వరకు పరీక్ష జరుగనున్నది.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, బుధవారం 12 మార్చి 2025

## పీఈసెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): బీపీఈడీ, యూజీ డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీఈసెట్) నోటిఫికేషన్ బుధవారం విడుదలకానున్నది. ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణ ఈ నెల 15 నుంచి ప్రారంభంకానున్నది. పూర్తి వివరాల కోసం https://pecet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ఎస్ దిలీప్ వెల్లడించారు.

## సమ్మక్క సారక్క వర్సిటీ తొలి వీసీగా శ్రీనివాస్



హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ) : సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ తొలి వీసీగా ప్రొఫెసర్ లక్ష్మి శ్రీనివాస్ యడవల్లి నియమిస్తూ కేంద్ర విద్యాశాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. ఇప్లూలో ఆచార్యుడిగా పనిచేసిన వైఎల్ శ్రీనివాస్ ప్రస్తుతం ఆరోరా విద్యాసంస్థలో పనిచేస్తున్నారు. వీసీగా ఐదేండ్లు లేదా 70 ఏండ్ల వరకు కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.